# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

బుధవారం | 18 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 10


## ఇండోర్ స్టేడియం పెట్టడం నా కల

### సభాపతి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం సెప్టెంబర్ 17 మనం న్యూస్:- కేంద్రం ప్రకటించిన ఖేలో ఇండియా పథకంలో భాగంగా నర్సీపట్నంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నంలో ఇండస్ట్రీయం ఇండోర్ స్టేడియం పెట్టడం నా కల అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేయడానికి వచ్చిన అధికార యంత్రాంగం స్థల పరిశీలన అనంతరం ..మిగతా 2లో

# వేడుకగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం




### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి సెప్టెంబర్ 17 మనం బ్యూరో:- స్వచ్ఛతహి సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ - 2024లో భాగంగా తుమ్మపాలెం పంచాయతీ, జిల్లా పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం అధికారులు, విద్యార్థులు, పారిశుధ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రతి ఇల్లు, కార్యాలయం, అన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని కలెక్టర్ తెలిపారు. కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి ద్వారా ఎక్కువ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, పరిశుభ్రమైన




మంచి నీటిని తాగాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయించాలని , అదేవిధంగా వారికి శానిటేషన్ కిట్స్ అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలన్నారు. అందువల్ల ప్రకృతి అంతా పచ్చదనంతో ఉంటుందని అని కలెక్టర్ తెలిపారు. అనంతరం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కల్పించారు.

అదేవిధంగా స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ చీపురు చేతపట్టి రోడ్లను శుభ్రం చేశారు. స్థానిక ప్రజలకు తడి చెత్త /పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఎంపీడీవో , డి పి ఆర్ సి కోఆర్డినేటర్ నాగలక్ష్మి, స్థానిక ప్రజలు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జివిఎంసి సిబ్బంది రియల్ హీరోలు

### -భీమిలి ఎమ్మెల్యే గంటా

మధురవాడ సెప్టెంబరు 18మనం న్యూస్: విజయవాడ వరదల్లో సహాయక చర్యల్లో విధులు నిర్వర్తించిన జోన్ టు హెల్త్ ఆఫీసర్ ఎన్. కిషోర్,శానిటరి ఇన్స్పెక్టర్ సంతోష్ లను గంటా శ్రీనివాసరావు సత్కరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షలకు గాను విజయవాడ ప్రాంతం మొత్తం వరదలతో ..మిగతా 2లో

### అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి

## ఆర్థిక సహాయం

### జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక



అనకాపల్లి, సెప్టెంబర్ 17 మనం బ్యూరో:- స్టీల్ ప్లాంట్ లో డిప్యూటేషన్ పై హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన పైలా అప్పలనాయుడు కుటుంబానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ మరియు ఇతర నగదు మొత్తం రూ.4,15,815/- నగదు చెక్ లను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక మృతి చెందిన హోమ్ గార్డ్ భార్య కుమారి కి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ లో డిప్యూటేషన్ లో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన హోంగార్డు అప్పలనాయుడు కు సంతాపాన్ని తెలియజేసి,ఆయన భార్య కుమారి ని ఓదార్చి భరోసా కల్పించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా లేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఏ.ఓ శ్రీమతి బి.శారద పాల్గొన్నారు.

## అనకాపల్లి జనసేన కార్యాలయంలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

### పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు

### అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్, ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ

2



# ఇండోర్ స్టేడియం పెట్టడం నా కల

మొదటి పేజీ తరువాయి...

విలేకరులతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, నర్సీపట్నంలో ఇండోర్ స్టేడియం అనేది నా కోరిక అని, ఈ ప్రాజెక్టులో స్పోర్ట్స్ శిక్షణ సంస్థ కూడా ఉంటుంది అని, ఇతర జిల్లాల నుంచి క్రీడాకారులు ఇక్కడకు వచ్చి శిక్షణ పొందే వీలుంటుంది అని అన్నారు. ఇండోర్ గేమ్స్ కోసం అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ సీఎం రమేష్ సహకారంతో ఈ పనులు పూర్తి చేస్తాం, అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దనిమిరెడ్డి మధు, లాల మురళీకృష్ణ, గవిరెడ్డి రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి సిబ్బంది రియల్ హీరోలు

మొదటి పేజీ తరువాయి...

అతలాకుతలమైంది. తమ వంతు సహాయంగా విశాఖపట్నం జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశాలు మేరకు ఆయనతో కలిసి జోన్ టు నుండి 190 మంది పారిశుధ్య కార్మికులు దాదాపుగా 11రోజులు రాత్రి, పగలు వరదలప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు మంగళవారం నాడు సాగర్ నగర్ బీచ్ క్లీనింగ్ కార్యక్రమం లో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా జోన్ టు హెల్త్ ఆఫీసర్ ఎన్. కిషోర్,శానిటరి ఇన్స్పెక్టర్ సంతోష్,తోటి సిబ్బందికి సత్కారం లభించింది. జోన్ టూ నుండి 190 మంది పారిశుధ్య కార్మికులు వరద ప్రాంతాల సహాయక చర్యలకు వెళ్ళారు. అయినప్పటికీ గడిచిన 11రోజులలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జోన్ ప్రాంతంలో ఎటువంటి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జోన్ టూ జోనల్ కమిషనర్ శైలజ వల్లి ప్రేత్యేక శ్రద్ద వహించారు.ఇటువంటి విపత్తుల సమయంలో సమిష్టిగా కలిసి పనిచేసిన జివిఎంసి సిబ్బందికి గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జోన్ టూ జోనల్ కమిషనర్ శైలజా వల్లి జోన్ టూ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మేజర్ పంచాయతీ తుమ్మపాల లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం








అనకాపల్లి సెప్టెంబర్ 17 (మనం ప్రతినిధి): స్వచ్ఛత హి సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా అనకాపల్లి మండలంలోని మేజర్ పంచాయతీ తుమ్మపాల జిల్లా పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం అధికారులు, విద్యార్థులు, పారిశుధ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ – 2024 కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. మన జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రతి ఇల్లు, కార్యాలయం, అన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని కలెక్టర్ తెలిపారు. కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి ద్వారా ఎక్కువ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, పరిశుభ్రమైన మంచి నీటిని తాగాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయించాలని , అదేవిధంగా వారికి శానిటేషన్ కిట్స్ అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలన్నారు. అందువల్ల ప్రకృతి అంతా పచ్చదనంతో ఉంటుందని అని కలెక్టర్ తెలిపారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చీపురు చేతపట్టి రోడ్లను శుభ్రం చేశారు. స్థానిక ప్రజలకు 7 వేల తడి చెత్త, పొడి చెత్త బుట్టల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఎంపీడీవో కె. వి నర్సింగరావు, డిపి ఆర్సి కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఈఓపిఆర్డి కె. ధర్మారావు, స్థానిక సర్పంచ్ తట్టా. పెంటయ్య నాయుడు, పంచాయతీ ఈఓ ఈశ్వరరావు, ఎంపీటీసీ లు, పంచాయతీ పాలకవర్గం వార్డు మెంబర్లు, స్థానిక ప్రజలు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనకాపల్లి జనసేన కార్యాలయంలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

## పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు -అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్, ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ



అనకాపల్లి, సెప్టెంబర్ 17 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలో జనసేన కేంద్ర కార్యాలయంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలులో ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ పాల్గొన్నారు.కార్యాలయానికి విచ్చేసిన ఎంపీ ని కొణతల రామకృష్ణ సాదరంగా ఆహ్వానించి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మోడీజీ 74 వ జన్మదిన వేడుకలు స్థానిక కూటమి నాయకులతో జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలాపురంలో జరిగిన 11వ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో అనకాపల్లి నుంచి పాల్గొన్న క్రీడాకారులు అందరు బంగారు పతకాలు సాధించారు. టీం ఛాంపియన్షిప్ లో కూడా ప్రథమ బహుమతి సాధించినందుకు గాను క్రీడాకారులుకు ఎం.పీ సీ.ఎం రమేష్, ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ అభినందనలు తెలిపి భవిష్యత్తులో జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం లో క్రీడాకారులుకు అత్యున్నతమైన ప్రోత్సాహకాలు అందించేందుకు కచ్చితంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు మళ్ల సురేంద్ర అధిక సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 20.06 కోట్లలతో జీవీఎంసీ అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

## నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, సెప్టెంబర్ 17 మనం న్యూస్: నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు జీవీఎంసీ స్థాయి సంఘం సుమారు రూ.20.06 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం స్థాయి సంఘం సమావేశ మందిరంలో సెప్టెంబర్ 13న జరిగిన స్థాయి సంఘం సమావేశం కొనసాగింపులో భాగంగా మంగళవారం స్థాయి సంఘ సభ్యులు గొలగాని వీరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసింహం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీబాయి పులి, పిళ్ళా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలతో కూడిన అజెండాను పొందు పరచగా, వాటిని సభ్యులు చర్చించగా 224 అంశాలను ఆమోదించారని, మిగిలిన అంశాలు వివిధ కారణాల వలన వాయిదా వేయడమైనదని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.13.89 కోట్లు, ప్రజా ఆరోగ్య విభాగానికి రూ.6.17 కోట్ల రూపాయ లతో, పలు విభాగాల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, కార్యదర్శి ఎం.వి.డి.ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజినీరు దిలీప్, సహాయక వైద్యాధికారులు డాక్టర్ అప్పలనాయుడు, కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రూ 20.06 కోట్లలతో జీవీఎంసీ అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

### నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 17 మనం న్యూస్: నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు జీవీఎంసీ స్థాయి సంఘం సుమారు రూ.20.06 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం స్థాయి సంఘం సమావేశ మందిరంలో సెప్టెంబర్ 13న జరిగిన స్థాయి సంఘం సమావేశం కొనసాగింపులో భాగంగా మంగళవారం స్థాయి సంఘ సభ్యులు గొలగాని వీరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసింహం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీబాయి పులి, పిళ్లా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలతో కూడిన అజెండాను పొందుపరచగా, వాటిని సభ్యులు చర్చించగా 224 అంశాలను ఆమోదించారని, మిగిలిన అంశాలు వివిధ కారణాల వలన వాయిదా వేయడమైనదని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.13.89 కోట్లు, ప్రజా ఆరోగ్య విభాగానికి రూ.6.17 కోట్ల రూపాయలతో, పలు విభాగాల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదించారని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, కార్యదర్శి ఎం.వి.డి.ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, సహాయక వైద్యాధికారులు డాక్టర్ అప్పలనాయుడు, కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ అన్నారు.. బ్లాక్‌లో అమ్ముతున్నారు

### ఎన్నికల హామీపై సిఐటియు నిరసన



విశాఖపట్నం సెప్టెంబరు 17 మనం న్యూస్: విశాఖపట్నం సింగ్ హోటల్ జంక్షన్ వద్ద మంగళవారం భవన నిర్మాణ కార్మికులు కె. నరసింగరావు ఆధ్వర్యంలో ఇసుక పై నిరసన తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు సిమ్మ నాయుడు మాట్లాడుతూ ఇక్కడకు సుమారు 200 మంది పనికోసం వస్తున్నారు 10 మందికి కూడా పని దొరకడం లేదు 3 నెలలుగా ఇదే పరిస్థితి అని గంజి కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో గత ప్రభుత్వం ఇసుక పై కుంభకోణం చేసి కోట్లు మాయం చేశారు అని మా ప్రభుత్వం వస్తే ఇసుక ఉచితంగా ఇస్తామని చెప్పి ఇప్పుడు అందుబాటులో లేదని దీని వల్ల కార్మికులకు ఉపాధి పోయిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అమరావతిని చుట్టూ ముడతము అని హెచ్చరించారు సిఐటియు జిల్లా కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ ఇసుక రాకపోవడంతో కళాశీలకు పని దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు వారి ఆవేదన వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ నాయుడు వెంకటాపురం జనార్ధనరావు రెడ్డి ఇంకా పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు .



# స్వచ్ఛత ఈ సేవ ప్రచారం నిర్వహించిన మండల పరిషత్ అధికారి విగ్గిన్స్

### పరిశుభ్రత పండగగా ర్యాలీ లో పాల్గొన్న విద్యార్థులు

పెదబయలు సెప్టెంబర్ 17మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో గల మండల పరిషత్ ఎంపీపీ బోండా వరహాలమ్మ అధ్వారంలో మండల పరిషత్ కార్యాలయం నుంచి విద్యార్థులతో కలిసి స్వచ్ఛత అవగాహన ద్వారా పరిశుభ్రత పరిసరాల కొరకు పరిశుభ్రత కోసం మంచి అభ్యసనాన్ని కొనసాగించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు మండల కేంద్రంలో గల నడిబొడ్డున, మన ఇంట్లో ఉన్న పరిసర ప్రాంతాలకు మన బాధ్యతగా వ్యవహరించి ప్రతి ఒక్కరు పరిశుభ్రతగా ఉండాలని ఉంటేనే, మనం ఆరోగ్యవంతులుగా ఉంటామని తెలియపరచారు, అలాగే విద్యార్థులు మీ పాఠశాలల్లో ఉన్న పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రతగా ఉంచుకొని ఉండాలని తెలిపారు ఇంటిలో పరిశుభ్రత కోసం మంచి అభ్యాసాన్ని కొనసాగించి ప్రోత్సహించాలని తెలిపారు విద్యార్థులు స్వచ్ఛ విద్యాలయ%శీ% గా చక్కగా నిర్వహించుకోవాలని పరిశుభ్రత సౌకర్యం కలిగి ఉండేలా చూడటం మన యొక్క విధి అని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ రాజబాబు ఎంపిటిసిల పోరం అధ్యక్షులు కె బొంజు బాబు మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# తాళ్లవలసలో 'స్వచ్ఛత హీ సేవ' ర్యాలీ

తగరపువలస, సెప్టెంబర్ 17, మనం న్యూస్: ప్రభుత్వ ఆదేశములు మేరకు "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమములో భాగముగా మంగళవారం మొదటి రోజు తాళ్లవలస గ్రామ పంచాయతీ లో "స్వచ్ఛత హీ సేవ" ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత కార్యక్రమములు చేపట్టి, తాళ్లవలస జిల్లా పరిషత్ హైస్కూల్, హాస్పటల్ నందు మొక్కలు నాటడం కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపిడిఓ డా. వి. జానకి మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత కార్యక్రమములు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో తాళ్ళవలస ఉప సర్పంచ్ సత్యనారాయణ రాజు, ఎంపీటీసీ కోరాడ రమణ, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు డి.వి.యెన్.రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, మండల ఇంజనీరింగు అధికారి కే.రాజేష్ పట్నాయక్, మండల విస్తరణ అధికారి, గుండు అప్పలరాజు, వి.ఆర్.వో. వెంకట అప్పారావు, పంచాయతీ కార్యదర్శి వై.వి.రామకృష్ణ, మహాత్మా గాంధీ ఉపాధీ హామీ పథకం ఏపీఓ గౌరీ, తాళ్ళవలస సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు దుస్తులు పంపిణీ



భీమునిపట్నం, సెప్టెంబర్ 17, మనం న్యూస్: విజయవాడ వరద బాధితులకు భీమిలి కి చెందిన దాతలు సేవా దృక్పధంతో మరోసారి ఆదుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడ నీటమునిగి ప్రజలంతా అనేక విధాలుగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితి లో గత వారంలో కొంత నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన దాతలు మరోసారి కట్టుబట్టలతో ఉన్న జక్కంపూడి కాలనీ లో కుటుంబాలకు, మైలవరం మండలం వేమవరం కాలనీలో నివసిస్తున్న సుమారు 250 కుటుంబాలకు దుప్పటి, తువ్వాలు, లుంగీ ఇవ్వడం జరిగిందని పద్మశాలి రాష్ట్ర కమిటీ సభ్యులు వానపల్లి సత్య, జగన్నాధ గణేష్ రెడ్డి, దొకర అప్పల నారాయణ, ఇమంది సోమేష్, వివిఎన్ రావు తెలియచేసారు. ఈ సందర్భంగా దాతలు మణికంఠ స్వీట్స్ నాగరాజు, నాగోతు రమేష్, ఎస్సార్ బిల్డర్స్ మాల్యాద్రి, కారం పూడి కృష్ణమూర్తి, తుమ్మ సత్య ప్రకాష్, కాపు సూర్య కుమారి, చెల్లూరి నాని, కంటి మహంతి దుర్గా మాస్టర్, గరే సదానంద, బిడిగింటి మహేష్, గుగ్గిళ్ల రమేష్, కనకల అప్పలనారాయణ లకు ధన్యవాదములు తెలిపారు.

# చింతూరు మండలం ఏరియా హాస్పిటల్‌లో సేవా కార్యక్రమం

చింతూరు: మనం న్యూస్ సెప్టెంబర్ 17: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని చింతూరు మండలం ఏరియా హాస్పిటల్‌లో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా దాదాపు 250 మంది రోగులకు పళ్ళు, రొటీలు వంటి ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. గత 10 సంవత్సరాలుగా దేశ ప్రజలకు నరేంద్ర మోడీ గారు చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ, ఈ కార్యక్రమం ద్వారా ఆయన్ని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో చింతూరు బీజేపీ మండలం అధ్యక్షులు డివిఎస్ రమణ రెడ్డి (చిట్టిబాబు) గారు, కోట్ల వెంకన్న, ముఠా మలేష్, మీడియం ప్రసాద్, పొడియం నాగార్జున, పొడియం పోదయ్య, మడివి నగేష్, శ్యామల లక్ష్మణ్ రావు గార్లు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం, నాయకులు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ గారి అంకితభావంతో దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్న సేవలను ప్రశంసించారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామంలోని రోగులకు కాస్త తీపి ఆనందాన్ని అందించడం, ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే తమ లక్ష్యమని నాయకులు తెలిపారు.



# నేడు, రేపు జిల్లాలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి పర్యటన

### వివిధ కంపెనీల్లో ఎస్సీ రిజర్వేషన్ అమలు, ఇతర అంశాలపై సమీక్ష



విశాఖపట్టణం సెప్టెంబరు 18మనం న్యూస్. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ విశాఖపట్టణం జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. 18,19 తేదీలలో జిల్లాలోని వివిధ కంపెనీల్లో జరిగే అధికారిక సమావేశాల్లో పాల్గొంటారు. రిజర్వేషన్ అమలు, ఉద్యోగుల సంక్షేమం, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పర్యటన షెడ్యూల్ ను వివరిస్తూ సంబంధిత అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం ఉత్తర్వులు జారీ చేశారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ బుధవారం తెల్లవారు ఝామున రామగుండం నుంచి రైలులో నగరానికి చేరుకుంటారు. తొలి రోజు 18వ తేదీ ఉదయం 10.00 గంటలకు స్టీల్ ప్లాంటులోని ఎస్సీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో, 11.00 గంటలకు ఎస్సీ ఉద్యోగులతో రిజర్వేషన్ అమలు ప్రక్రియ, ఇతర ఇతర అంశాలపై సమీక్షించే నిమిత్తం సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు పోర్టులోని ఎస్సీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో, 3.00 గంటలకు ఎస్సీ ఉద్యోగులతో సమావేశం కానున్నారు. రెండో రోజు 19వ తేదీ ఉదయం 10.00 గంటలకు హిందుస్థాన్ షిపియార్డులోని ఎస్సీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో, 11.00 గంటలకు ఎస్సీ ఉద్యోగులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షిస్తారు. అలాగే మధ్యాహ్నం 2.00 గంటలకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



పెదబయలు సెప్టెంబర్ 17మనం న్యూస్ : ప్రభుత్వ ఆశ్రమ బాలిక పాఠశాలల్లో డి వార్మింగ్ డే నిర్వహించిన హెల్త్ సూపర్వైజర్ జె వెంకట్ రావు అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ప్రభుత్వ బాలిక ఆశ్రమ పాఠశాలలో 1నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థిని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు రక్తహీనతకు మూల కారణంగా నులిపురుగుల వీటి నివారణ మందులకు పిల్లలకు తప్పక వేయించాలని సూపర్వైజర్ తెలిపారు, వీటి ద్వారా పిల్లలలో రక్తహీనత తగ్గి,చురుకుగా ఉంటారని,ఆయన తెలిపారు, కడుపులో పేగుల్లో పడే నులిపురుగులు పరణ జీవుల్లో సాధారణంగా 300 పైగా వేరెవ్వరు రకాలకు చెందినవి ఉంటాయని మైక్రోస్కోప్ సాయంతో మాత్రమే చూడటానికి సాధ్యమయ్యే అత్యంత చిన్న జీవులు మొదలుకొని ఒక్కసారిగా 35 సెంటీమీటర్లు పొడవు ఉండే జీవులు ఇందులో ఉంటాయని కడుపులో పేగు ఇంట్రెస్ట్ నల్ట్రా క్స్ లో పడే ఈ పరాన్న జీవులు అనేక వర్గాలు చెంది ఉంటాయని ఆయన తెలిపారు, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయరాదు, మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులను శుభ్రం సబ్బుతో కడుకోవాలని తెలిపారు, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని తాగాలని సూచించారు, ఆహార పదార్థాలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచాలని హాస్టల్ సిబ్బందికి తెలిపారు, ఇలా పలు జాగ్రత్తలు వహించి, రక్తహీనతకు మూల కారణం నులిపురుగులు, వీటిని నివారణ మందులు పిల్లలకు తప్పక వేయించాలి అని తెలిపారు,

ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాబురావు, ఎం పి హెచ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్




విశాఖపట్నం సెప్టెంబరు 18మనం న్యూస్: ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా పేరుగాంచిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ - అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీటింగు హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. విశ్వకర్మ జీవిత విశేషాలను వివరించారు. ఆయన గురించి, ఆయన జీవిత విశేషాల గురించి అందరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విశ్వాన్ని సృష్టించిన ఇంజనీర్ గా విశ్వకర్మకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. సృష్టి క్రమాన్ని, విశ్వకర్మ తత్వాన్ని అందరూ అర్థం చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# మాకే, నోటిషులు ఇస్తారా! అక్రమ చేపలు పెంపకం దార్లు బరితెగింపు



దేవరాపల్లి సెకప్టెంబర్ 17 మనం న్యూస్ : మండలంలోని అక్రమ చేపలు పెంపకం దార్లు బరి తెగింపుకు,పూను కుంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పెర్కోన్నారు,మంగళవారం అయిన ఓప్రకటన విడుదల చేసారు, మండలంలోని ఇప్పటి వరకు ప్రవేటు భూములను లీజులకు తీసుకోని ఎటువంటి అనుమతులు లేకుండా వ్యర్దాలతో అక్రమంగా చేపలు పెంపకం చేపాడుతున్న పెంపకం దార్లు ఏకాంగా ప్రభుత్వ చేరువులను సైతం లీజులకు తీసుకోని అక్రమ చేపలు పెంపకం చేపడుతున్నారని తెలిపారు.

గ్రామాల్లో కోంతమంది బడాబాబులు గుట్టు చప్పుడు కాకుండా ప్రవేటు చేపలు చేరువులు తవ్వకాలు చేపొట్టి లీజులకు ఇచ్చేసారని తెలిపారు,నిజానికి గ్రామాల్లో ప్రతి సంవత్సరం పంచాయతీ లోపెద్దలు చేరువులను వేలంవేసి అడబ్బులతో పంచాయతీ అబివృద్దికి ఖర్చు చేస్తారని తెలిపారు కాని ఇక్కడ మాత్రం ఇతర జిల్లా లకు చేందిన కొంతమంది వ్యక్తులకు గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ చేరువులను లక్షలాది రూపాయలు లీజులు తీసుకోని జేబులు నింపు కుంటున్నారని,తెలిపారు,ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో మాకెం సంభందం లెనట్లు ఉద్యోగం చేసెస్తున్నారని తెలిపారు, ఇదిఇలా ఉండగా చేపలు చేరువుల్లో వ్యర్దాలను వేయవద్దని పిసరింగ్ అదకారులు ఇచ్చిన నోటిషులు వారం రోజులు దాటక ముందే అక్రమ చేపలు పెంపకం దార్లు చేత్త బుట్టలో వేసి మాకె నోటిషులు ఇస్తారా! అంటు విచ్చలవిడిగా బరితెగింపుకు పూనుకోని చికెన్ పసు మాంసం వ్యర్దాలను విచ్చలవిడిగా వేసెస్తున్నారని తెలిపారు మామ్ముళ్ళకు అలావాటు పడిన అదికారులు పట్టి పట్టనట్టుగా వ్యహరిస్తున్నారని తెలిపారు పిర్యాదు చేసిన,ప్రతిసారి పీసరింగ్ అదికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారని తెలిపారు ఇటువంటి చేపలు తిన్నవారికి ఖచ్చితంగా కెన్సర్ వంటి ప్రమాదమైన రోగాలు వస్తాయని అన్నారు అదికారులు సిరియస్ గా తీసుకోవాలని,వెంటనే ప్రభుత్వ చేరువల్లో ప్రవేటు లీజులు రద్దు చేయాలని అక్రమ చేపలు పెంపకం దార్లు పై చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినోత్సవ వేడుకలు

## క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్



అనకాపల్లి, సెప్టెంబర్ 17 (మనం బ్యూరో):- భారత ప్రధాని నరేంద్ర మోడీ కి పుట్టినరోజును పురస్కరించుకొని అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరమును అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేసినవారికి సీఎం రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో సీ.ఎం రమేష్ మాట్లాడుతూ ముందుగా ప్రపంచ నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీ కి అనకాపల్లి జిల్లా ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ ప్రబలమైన నాయకత్వం కోట్లాది మంది కి స్ఫూర్తి నిలుస్తూ, భారత్ ను కొత్త శిఖరాలకు తీసుకెళ్తోన్నారని అన్నారు. భారతదేశం ప్రపంచ శాంతి, శ్రేయస్సు, శక్తి కి కేంద్రంగా ఉందని శాంతియుత సమానమైన ప్రపంచాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించడం ద్వారా భారతదేశం మరోసారి ప్రపంచ నాయకుడి స్థానాన్ని ఆక్రమించడానికి మేము అందరం సైనికులు వలె మార్గం సుగమం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని బిజెపి నాయకులు ఆధ్వర్యంలో జరుగు మెడికల్ క్యాంపులు, పేదవారికి నిత్యవసర వస్తువులు, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణి వంటి కార్యక్రమలలో బీజేపీ జిల్లా, మండల కార్యకర్తలు అందరు పాల్గొంటారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, బిజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వర రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్, ఈర్లే శ్రీరామ్ మూర్తి బీజేపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగింత

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి సెప్టెంబరు 17 మనం బ్యూరో:- ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుండి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 మార్గదర్శకాలను వర్చువల్ విధానం లో మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాస రావు, గృహ నిర్మాణ శాఖ డిఈ లు, ఇఇ లు, ఏఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తో కలిసి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహాల మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నమూనా తాళాలను అందజేశారు.

# నులిపురుగు మాత్రలు పంపిణీ

నక్కపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్: బి వార్మింగ్ డే సందర్భంగా నక్కపల్లి బాలికల పాఠశాల లోని నులిపురుగు మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యం అంతగా ఉండాలంటే నులుపురుగు మాత్రలను వాడి ఆరోగ్యాన్ని శు భ్రపరచుకోవాలని అన్నారు. పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగు మాత్రలు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం జి ఓ,కే. నరేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్, డిసిహెచ్, జిల్లా కార్మికశాఖ అధికారులుకు సమ్మె నోటిస్‌లు

## అందచేసిన వైద్య ఒప్పంద కార్మికులు

జిల్లా DCL ఆఫీస్









కలెక్టర్

DCH ఆఫీస్



అనకాపల్లి, సెప్టెంబర్ 17 (మనం ప్రతినిధి): అనకాపల్లి జిల్లా లో 8 ప్రభుత్వం ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూర్టీ, ఫెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులు దశల వారి ఆందోళన తో ఫలితం లేక పోవడం వలన గత్యంతరం లేని పరిస్థితి లలో సమ్మె తప్పదని కార్మికులు తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) దయానిధి జిల్లా ఆసుపత్రి ల సమన్వయ అధికారి (డిసి హెచ్) శ్రీనివాసరావు, జిల్లా కార్మిక శాఖ అధికారి (డీసీఎల్) వసంత రావు లకు సమ్మె నోటీసులు అందచేశారు. ఈ సందర్బంగా కోన లక్ష్మణ

మాట్లాడుతూ కార్మికులు 17 రోజులుగా నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతున్న అధికారులు నిమ్మకు నిరీరైతున్నట్లు వ్యవరించడం తగదు అన్నారు. కార్మికులు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే బిల్లులు రాలేదని, అందుకే ఇవ్వలేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని ,సంవత్సరానికి 2జతలు యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు సమస్యలును సంబందించిన అధికారులు 29 లోగా జోక్యం చేసుకొని పరిష్కారం చేసి 30 నుంచి జరిగే విధుల బహిష్కరణ కార్యక్రమం నివారించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో 8 ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

## జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి



అనకాపల్లి, సెప్టెంబర్ 17 మనం బ్యూరో:- విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి తో పాటు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్వరీ, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్. గంగారావు, ప్రధాన కార్యదర్శి చేబోలు సూరిబాబు బీసీ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పద్మశాలి సంఘం కో కన్వీనర్‌గా కొప్పల రమేష్



తగరపువలస, సెప్టెంబర్ 17, మనం న్యూస్: అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కో కన్వీనర్ గా నియమితులైన ఉత్తరాంధ్ర నాయకులు కొప్పల రమేష్ ను తిరుపతి పద్మశాలి సంఘం సమావేశంలో ఘనంగా సత్కరించారు. అఖిల భారత సంఘం సెక్రటరీ వద్దే నరసింహులు, రాష్ట్ర కన్వీనర్ జీవీ నాగేశ్వరావు, యూత్ ప్రెసిడెంట్ బల్ల పరమేష్, పద్మశాలి సంఘీయులు రమేష్ కు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేసారు. తనను కో కన్వీనర్ గా నియమించిన అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగడ్ల స్వామి, జనరల్ సెక్రటరీలు గెడ్డం జగన్నాధం, డా. వానపల్లి వెంకటరావు, స్టేట్ కన్వీనర్ జీవీ నాగేశ్వరావు లకు ఈ సందర్బంగా రమేష్ ధన్యవాదాలు తెలిపారు.



# ఏవిన్ కాలేజీ రెల్లి వీధిలో కుంచమాంబ భూలోకమ్మ మహోత్సవాలు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, పారిశ్రామిక వేత్త మామిడి అర్జునరావు

అనకాపల్లి (విశాఖపట్నం), సెప్టెంబర్ 17 (మనం న్యూస్): విశాఖపట్నం ఏవిన్ కాలేజీ రెల్లి వీధిలో అంబేద్కర్ రెల్లి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుంచమాంబ భూలోకమ్మ తల్లి అమ్మవారి మహోత్సవాలు ప్రారంభించారు. ఈ పండగ మహోత్సవాలు ఈ నెల 16 నుండి 22 వ తేది వరకు అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పండగ మంగళవారం ప్రారంభోత్సవ సందర్భంగా ఉదయం 5 గంటలకు డోలు చాటింపు కార్యక్రమం చేపట్టారు. ఈ పండగ కు ముఖ్య అతిథులుగా జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, రాష్ట్ర రెల్లి సంఘం ఉత్తరాంధ్ర ఇన్చార్జి ప్రముఖ పారిశ్రామిక వేత్త మామిడి అర్జునరావు లు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పండగ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు వంశీకృష్ణ యాదవ్, మామిడి అర్జునరావు లకు సాదర స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి ఆలయ పూజారులు చే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా ఇరువురిని దుశాలువాలు తో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక అంబేద్కర్ రెల్లి కుల సంక్షేమ సంఘం నాయకులు, పెద్దలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్ లోడర్స్ బకాయి పడ్డ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద క్లాప్ లోడర్స్ ఆందోళన**



అనకాపల్లి, సెప్టెంబర్ 17 (మనం ప్రతినిధి): జీవీఎంసీ అనకాపల్లి జోన్ లో క్లాప్ లోడర్స్ బకాయి పడ్డ వేతనాలు వెంటనే ఇవ్వాలని జీవీఎంసీ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. గత మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో లోడర్ పనులు నిలుపుదల చేసి ఆందోళన చేస్తున్నారు. లోడర్స్ వేతనాలు ఇవ్వకపోవడంతో ఇంటి అద్దెలు, తినటానికి తిండి లేని పరిస్థితి ఏర్పడ్డదని వారికి వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరారు. 15 రోజులు ముందే అధికారులకు తెలిపినప్పటికీ ఇప్పటివరకు నిర్లక్ష్యంగా ఉన్నారని, తప్పనిసరి పరిస్థితుల్లోనే ఈ ఆందోళన చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరారు. ఒక కార్మికులకి ఒక్కో రకంగా వేతనాలు ఇస్తున్నారని తెలుపుతారు. కార్మికలు అందరికీ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, కార్మికులు అందరికీ సమానమైె వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ అధ్యక్షులు వై వరప్రసాద్, ఎస్. భారతి, బి.పర్ల, బి.పోలరావు తదితరులు పాల్గొన్నారు.ల

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

నక్కపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్:- మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీస్ వద్ద ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. తర్వాత మోడీ గారు ఆయురారోగ్యాలతో ఉండాలని నక్కపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరేంద్ర మోడీ ఆరోగ్యంతో ఉండాలని ఆయన సేవలు భారతదేశానికి మరింత అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలినాటి నానాజీ,నాగమణి, సేనాపతి విజయ్. కర్రి వాసు, బంగారి శివ, శివకృష్ణ, గట్టెం నానాజీ, మామిడి దుర్గాప్రసాద్, ఈగల తాతీలు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి గ్రామపంచాయతీలో స్వచ్ఛహీ సేవ

నక్కపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్:- మండలం కేంద్రం నక్కపల్లి గ్రామ పంచాయతీ నందు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యములో ప్రారంభించి నిర్వహించారు.ముందుగా ఈ కార్యక్రమం లో ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించి గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తగిన ప్రణాళిక ప్రకారం చేయాలనీ గ్రామపంచాయితీ లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ మీసం రాజు,ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, మండల పరిషత్ పరిపాలనాధికారి దెందుకూరు సీతారామరాజు, న్ఆర్జిఎస్ ఏ పీ ఓ , కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, వెలుగు సిబ్బంధి హాజరు అయ్యారు.



# దేవాలయాలు స్కూలు కాలేజీలు ఆసుపత్రుల ప్రాంతాల్లో మద్యం షాపులకి పర్మిషన్లు వద్దు

అనకాపల్లి, సెప్టెంబర్ 17 (మనం ప్రతినిధి): దేవాలయాలు స్కూలు కాలేజీలు ఆసుపత్రుల ప్రాంతాలలో మద్యం షాపులకి పర్మిషన్లు ఇవ్వ వద్దని ప్రజా సంఘాల నాయకులు కోరారు. మంగళవారం ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ చిన్ని యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు ఎక్సైజ్ సూపరిండెంట్ కి విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి పట్టణంలో ఉన్న అనకాపల్లి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ వారి కార్యాలయంలో జిల్లా సూపరిండెంట్ అందుబాటులో లేకపోవడం వలన ఫోన్లో మాట్లాడడం జరిగిందని సమస్యను వివరించగా ఆఫీస్ ఇన్చార్జికి రిప్రజెంటేషన్ ఇవ్వమని నేను వచ్చి పరిశీలిస్తానని చెప్పగా ప్రజాసంఘాల ప్రతినిధులు ఆఫీస్ ఇంచార్జ్ స్వరూప కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నేతలు మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న నూతన మద్యం పాలసీ లో మద్యం షాపులు కేటాయింపుల విషయంలో అనకాపల్లి జిల్లా పరిసర ప్రాంతాలలో ప్రధానంగా దేవాలయాలు, స్కూలు, కాలేజీలు, ఆసుపత్రిలు ఉన్న ప్రదేశాలలో మద్యం షాపులకు అనుమతి ఇవ్వకుండా చూడాలని, పలుకుబడి కలిగిన వ్యక్తుల వత్తిళ్లకు తలవగ్గా కుండా నూతన మద్యం పాలసీ గైడెన్స్ అనుకూలంగా షాపులు ఏర్పాటు చేయాలని ప్రధాన కూడలి జంక్షన్లో స్థానిక ప్రజల మధ్య షాపులకు అభ్యంతరం చెప్పినచో వాటిని కూడా పరిశీలించి అక్కడ మద్యం షాపులకు పర్మిషన్ ఇవ్వకుండా ప్రజల అభిప్రాయాలను గౌరవించి నూతన మద్యం పాలసీ నీ ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ చిన్ని యాదవ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజులు, నటభూషణ శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ ముగడా అప్పారావు, మత్స్యకారుల సంఘం నాయకులు వాసిపల్లి తాతయ్యలు, బ్రాహ్మణ సంఘం నాయకులు సత్య సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల దుష్ప్రభావలపై పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు

**మాదక ద్రవ్యాల దుష్ప్రభావలపై యువతకు అవగాహన తప్పనిసరి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి సెప్టెంబర్ 17 మనం బ్యూరో:- జిల్లాలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను తెలియజేసి వాటి వినియోగాన్ని అరికట్టడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నర్కో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావలపై పాఠశాల, కళాశాలల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రైల్వే స్టేషన్లు , ఆర్టీసీ బస్టాండ్లలో కూడా తనిఖీలు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని డీఈవో అని ఆదేశించారు. మండల స్థాయిలో మండల రెవెన్యూ అధికారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, విలేజ్ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకు%శీ%టూమ్మన్నారు.ఇటువంటి రుగ్మతలను రూపుమాపేందకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని అందుకే మాదకద్రవ్యాలను అరికడదామన్నారు. జిల్లాల నాలుగు చెక్ పోస్టులు ఉన్నాయని, వాటితో పాటు అదనంగా డైనమిక్ చెక్ పోస్టులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి,ఆర్డిఓ లు జయరాం,చిన్ని కృష్ణ,కమిటీ సభ్యులు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# గంజాయి కేసులో ముద్దాయికి 20 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.2 లక్షలు జరిమానా విధించిన 10 వ అదనపు జిల్లా కోర్టు

అనకాపల్లి సెప్టెంబర్ 17 మనం బ్యూరో:- అనకాపల్లి పట్టణ పోలీస్ వారికి 03-09-2021న రాబడిన సమాచారం మేరకు ఎస్సై బి.సతీష్ మరియు వారి సిబ్బంది తో ఉదయం 08.30 గంటలకు అనకాపల్లి, నేషనల్ హైవే 16, జై భేరి షోరూం, బైపాస్ రోడ్డు పక్కన ఆగి ఉన్న అనుమానస్పద మహేంద్ర జీపును తనిఖీ చేయగా అందులో 16 మూటలలో 620 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ ఉండగా అనకాపల్లి పట్టణ పోలీసులు మధ్యవర్తులు సమక్షంలో గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తులో 23.10.2021 న నిందితుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేసి అనకాపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ ఎల్.భాస్కరరావు న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు.ఈ కేసును జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరపగా,తదుపరి విచారణ పూర్తయిన తర్వాత 10వ అదనపు జిల్లా కోర్టు, అనకాపల్లి న్యాయమూర్తి శ్రీమతి నందనవనం శ్రీవిద్య, ముద్దాయి అయిన అల్లూరి సీతారామరాజు జిల్లా



పెదబయలు గ్రామం మరియు మండలం నాకు చెందిన కిల్లో కృష్ణారావు (తండ్రి) కామేశ్వరరావు కు, 20 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.2 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పి.పి వడ్డాది వెంకట్రావు గారు వారి వాదనలు సమర్థిస్తూ గౌరవ అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక దర్యాప్తు అధికారి ఎస్.హెచ్.ఓ., అనకాపల్లి పట్టణ పి.ఎస్ ఎల్.భాస్కరరావు ని వాదనలు వినిపించిన పీ.పీ వడ్డాది వెంకటరావుని, అనకాపల్లి పట్టణ పోలీస్ సిబ్బంది మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

# పేద, మధ్యతరగతి కుటుంబాలకు పిఎంఎవై అర్బన్ 2.0 పథకాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి

## జీవీఎంసీ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన కార్పొరేటర్లు, అధికారులు



విశాఖపట్నం సెప్టెంబర్ 17 మనం న్యూస్: పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒక కోటి ఇళ్లను అందించడమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ లాంఛనంగా ప్రారంభించారని జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి) ఎం.వి.డి ఫణిరామ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ప్రధానమంత్రి పిఎంఎవై %-% అర్బన్ 2.0 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు గూడు సమకూర్చాలని భావనతో ప్రధానమంత్రి పీఎంఏవై అర్బన్ 2.0 పథకం కి సంబంధించిన కార్యచరణ మార్గదర్శకాలను విడుదల చేశారని పేర్కొన్నారు. గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 10 లక్షల కోట్ల పెట్టుబడితో కోటి ఇళ్లు నిర్మాణం చేసి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. దీనిలో ప్రభుత్వ సహాయం రూ 2.30 లక్షల కోట్లని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో ఈడబ్ల్యూఎస్/ ఎల్.ఐ.జి/ఎం.ఐ.జి విభాగాలకు సంబంధించిన ఇల్లుకు 3 లక్షలు, 6లక్షలు, 9 లక్షల రూపాయలగా కేటాయించారని, రుణాలను సులభ తరం చేయడానికి వడ్డీ రాయితీని అందించడం జరుగుతుందని ప్రధానమంత్రి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో వెల్లడించారని ఆయన తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీ టిట్కో పర్యవేక్షక ఇంజినీరు డి.నరసింహమూర్తి, కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్, జీవీఎంసీ యు.సి.డి. పి.ఓ డి.లక్ష్మి, జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, ఏపిడీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొర్రా జిప్ లైన్‌పై డిప్యూటీ కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణ



అనంతగిరి సెప్టెంబర్ 17 (మనంన్యూస్) అనంతగిరి బొర్రా పర్యటక కేంద్రంలో బొర్రా గుహల వద్ద ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన జిప్ లైన్ సమస్య పరిష్కారం కోసం అల్లూరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శర్మ మంగళవారం బొర్రా పంచాయితిలో పర్యటించి గ్రామ సచివాలయమ్ లో సమావేశం ఏర్పాటుచేసి పంచాయితీ ప్రజల నుండి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామ పంచాయతీ, పెసా కమిటీ తీర్మానం లేకుండా ఎటువంటి నిర్మాణను చేపట్టిన అది "పెసా"చట్టానికి వ్యతిరేకమని అన్నారు. జిప్ లైన్ నిర్మాణనికి తప్పనిసరి గ్రామసభ తీర్మానం ఆమోదం పొంది ఉండాలని సమావేశంలో పేర్కొన్నారు. తదుపరి ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన సమస్యలను అడిగి నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఎంపీటీసీ మాట్లాడుతూ గిరిజనుల పేర్లను వాడుకొని గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని జిప్ లైన్ ట్రైయల్ రన్ లోని 9 నెలలుగా నిర్వహించిన వాటిలో ఆదాయం రెండు కోట్ల వరకు వచ్చిందని వాటికి సంబంధించిన లెక్కలను తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయతీ సొసైటీ ఆధ్వర్యంలో జిప్ లైన్ ను నిర్వహించలని కోరగా అందరూ ఏకీభవించారు. లేకుంటే పూర్తిస్థాయిలో జిప్ లైన్ ను కొనసాగించుటకు మేము అంగీకరించబోమని ఎటువంటి గ్రామసభ తీర్మానాన్ని ఇవ్వబొమని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి సర్పంచ్ అప్పారావు ఎంపిటిసి , వార్డు మెంబర్లు , పెసా కమిటీ సభ్యులు, ఆదివాసి ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల ప్రజలు, జిప్ లైన్ వ్యవస్థాపకులు మండల అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ తరగతులను సందర్శించిన ఎంఈవో నరేష్



నక్కపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్:-నక్కపల్లి హైస్కూలులో మంగళవారం సమగ్రశిక్షా ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల సముదాయ తరగతులను స్థానిక మండల విద్యాశాఖాధికారి కె నరేష్, పరిశీలించారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ రాణీలలిత,ఎం ఈ వో నరేష్ మాట్లాడుతూ అజెండాలో పేర్కొన్న ప్రతీ అంశంపై శిక్షణాతరగతులలో చర్చిస్తున్నారో లేదో పరిశీలించారు. ఆధునిక విద్యావిధానంలో చోటు చేసుకుంటున్న మార్పులను ప్రతీ ఉపాధ్యాయుడు ఎప్పటికప్పుడు నవీకరించుకుని బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. పాఠ్యప్రణాళిక , బోధనోపకరణాలతో బోధన చేయాలన్నారు. విద్యార్థికి ఆసక్తికరమైన బోధన అందేలా చర్చించాలన్నారు. కాంప్లెక్స్ సమావేశాలకు ప్రతీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. రిసోర్స్ పర్సన్ లుగా పెదబోదుగల్లం హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, దేవవరం హైస్కూలు తెలుగు ఉపాధ్యాయురాలు ప్రభావతి వ్యవహరించారు. స్థానిక హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు టి.వి.రమణ, పలుపాఠశాలల ఉపాధ్యాయులు శేఖర్, కాలెపు శ్రీనివాసరావు, లతోపాటు శిక్షణ తరగతులకు పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల నుండి ప్రాథమికోన్నత, మరియు ఉన్నత పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు 60 మంది హాజరయ్యారు.



# నులిపురుగుల నివారణ అందరి కర్తవ్యం

## కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

భీమునిపట్నం, సెప్టెంబర్ 17, మనం న్యూస్: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేములవలస ఎంపీపీ పాఠశాలలో స్థానిక పంచాయతీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ స్వయంగా విద్యార్థులకు ఆల్బెండెజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాత్రలు ఒకేసారి అందరికీ మింగించడం వల్ల నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత అరగంట ఆగి మాత్రను నమిలి మింగించాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సూర్య కళ, ఏఎన్ఎం ఉమ, పాఠశాల హెచ్ఎం సుభాషిని, అంగన్వాడి టీచర్ నదియా, రాధ తదితరులు పాల్గొన్నారు.



# ముంచంగిపుట్టు మండలంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు ప్రారంభం

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 17 (మనం న్యూస్): స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల 23 పంచాయతీలతో పాటు మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యార్థులచే ప్లా కార్డ్ లు పట్టుకొని ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసి స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 23 పంచాయతీలలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత భాగీదారి ద్వారా ర్యాలీ, ప్రతిజ్ఞ సంపూర్ణ స్వచ్ఛత ద్వారా మాస్ క్లీనింగ్ యాక్టివిటీ,సఫాయి మిత్ర సురక్ష ద్వారా సానిటేషన్ టిట్లు అందించడం, వెల్ఫర్ స్కీములు, మొదలగు ఆక్టివిటీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీలో ఉన్న ప్రజలు,సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని వారు కోరారు. ప్రజలందరూ దీనిని దృష్టిలో పెట్టుకుని వారి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఈవో పీఆర్ %డ% ఆర్ డి చిన్నన్న, ఏపీఓ సంగంనాయుడు, ఏపీఎం సిహెచ్ కళావతి, పంచాయతీ కార్యదర్శులు గోపి, సింహాచలం, సోమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 4 లక్షల పంచాయతీ నిధులతో 90 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 17 (మనం న్యూస్) : మండలంలో కించాయిపుట్టు పంచాయితీ గుమ్మసిర గంపుట్టు, దారపల్లి గ్రామాలలో పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు నాలుగు లక్షలతో 90 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ సుభాష్ చంద్ర, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు ఎం ఎం శ్రీను మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో గ్రామ సభలో చేసిన తీర్మానం ప్రకారం గుమ్మసిరగంపుట్టు గ్రామానికి 45 మీటర్లు, దారపల్లి గ్రామానికి 45 మీటర్లు సిసి రోడ్డు నిర్మించడం జరుగుతుందని వారు తెలిపారు. భవిష్యత్తులో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మిగిలిన గ్రామాలకు సైతం పనులు ప్రారంభించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మఠం ముఖి ఆనందరావు, కిల్లో మహేష్ పడాల్, మఠం ముఖి శంకర్రావు, వణుగు సూర్యం, మినుముల ఆనందరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## గరిసింగి గ్రామంలో స్వచ్ఛభారత్



దేవరాపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్ :దేవరాపల్లి మండలం గరిసింగి గ్రామ పంచాయతీ నందు స్వచ్చత హ సేవ కార్యక్రమం గ్రామసర్పంచ్ గూడెపు రాము ఆధ్వర్యములో ప్రారంభించి నిర్వహించడం జరిగింది,,, ముందుగా కార్యక్రమం లో ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించి గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తగిన ప్రణాళిక ప్రకారం చేయాలనీ గ్రామ పంచాయితీలో సమావేశం నిర్వహించడం జరిగింది,, ఈ కార్యక్రమం లో గ్రామసర్పంచ్, గూడెపు రాము,గోపి ,ఎంపిడిఓ, చంద్రశేఖర్ ,ఈ ఓ పి ఆర్ డి, జామి అప్పారావు , పంచాయతీ కార్యదర్శి, యశోద సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, వెలుగు సిబ్బంధి సచివాలయం గ్రామ ప్రజలుపాల్గొన్నారు.



## ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త నందగోపాల్ కుమార్తె సునీత జన్మదిన వేడుకలు

కసింకోట సెప్టెంబర్ 17 మనం న్యూస్:- మంగళవారం మండలంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గంధం నందగోపాల్ కుమార్తె సునీత పుట్టినరోజు వేడుకలు కసింకోట మండలం నర్సింగబిల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ బిజినెస్ ఉమెన్ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది అని, యువతను ప్రోత్సహిస్తూన్న మంచి మనసున్న మహనీయురాలు సేవా దృక్పథం గల మన సునీత ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,అందులో మనం అందరం ఉండాలని తెలియజేసి శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం అధ్యక్షులు కోన సురేష్, చింతలపాలెం వైఎస్ఆర్ వైస్ ప్రెసిడెంట్ బల్ల అప్పలకొండ,యర్ర జ్యోతి కుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు కోన శివ శంకర్, కోన శేఖర్,కోన మురళి, బుదిరెడ్డి వీరు నాయుడు,తిర్రి సురేష్ సింహాద్రి, చిట్టిబాబు, మజ్జి శ్రీను మరియు పెద్దలు మహిళలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొర్రాలో ఘనంగా “ప్లాంటేషన్ ఆఫ్ మదర్ “ కార్యక్రమం

అనంతగిరి సెప్టెంబర్ 17 మనంన్యూస్ బొర్రా గ్రామ సచివాలయంలో ఉపాధి హామీ క్షేత్ర సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలను నాటి ఘనంగా “ప్లాంటేషన్ ఆఫ్ మదర్ “కార్యక్రమంను నిర్వహించారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామిణ ఉపాధి హామీ సిబ్బంది అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు నేలతల్లి మీద బాధ్యతగా మొక్కలను నాటాలని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బొర్రా సిహెచ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మన ఆరోగ్యం మన చేతులో

**దాసరి వెంకటేశ్వరరావు**



ఎటపాక : మనం న్యూస్ :మన ఆరోగ్యం మన చేతులోనే ఉంటుంది అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావు అన్నారు.అల్లూరి ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీలో గల గుండాల కాలనీ గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు,వైద్య శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించి,గ్రామ పంచాయతీ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి వెంకటేశ్వరావు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతిలోనే,పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యంగా ఉంటామని, వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాలను పరిశుభ్రత అంత ముఖ్యం అని,ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు పర్యావరణ పరిశుభ్రత, కాలుష్య రహిత సమాజం కొరకు, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వరదల నేపథ్యంలో మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేయవలసిన పరిస్థితి నెలకొందనీ, ఆ దిశగా ప్రతి ఒక్కరు తమ చుట్టూ ప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రం చేస్తూ మన ఆరోగ్యమే మనమే కాపాడుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుండాల టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది,ఏఎన్ఎం లు,ఆరోగ్య కార్యకర్తలు,శానిటరీ సిబ్బంది,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేస్తామని అనకాపల్లి జిల్లా కలెక్టర్ హామీ

నక్కపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్:- వైజాగ్ చెన్నై కారిడార్ నిర్వాసితులకు అన్ని విధాల న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ విజయకృష్ణ హామీ ఇచ్చారు. మంగళవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రత్యేకమైన గ్రీవెన్స్ నిర్వహించడం జరిగింది.నిర్వాసితులు భారీ సంఖ్యలో వ్యక్తి గతంగా దరఖాస్తులు పట్టుకుని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు చేరుకుని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్లు అధికారి వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాసితులు సమస్యలును నాయకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి వివరించారు.ఈ సందర్భంగా నిర్వాసితులు,నాయకులు మాట్లాడుతూ నిర్వాసితులు అన్నీ సమస్యలు పరిష్కారం చేసి ఏ సంవత్సరంలో ప్రభుత్వం భూములు స్వాధీనం చేసుకుంటారో అప్పటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ పదిహేను లక్షలు ప్యాకేజీ చెల్లించాలని, ఇల్లు లు కోల్పోయిన వారికి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ చెల్లించాలని కోరారు, అందరికీ ఆర్ కార్డులు ఇవ్వాలని ఏర్పాటు చేసే కంపెనీలలో స్థానికులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని,నిర్వాసితులు కోరిన దగ్గర పునరావాసం కల్పించాలని కోరారు, ఇల్లులకు, చెట్లుకు చాలా తక్కువగా నష్టపరిహారం చెల్లించారని వాటికి చట్టప్రకారం నష్ట పరిహారం పెంచి చెల్లించాలని, సాగు భూములకు పరిహారం చెల్లించాలని కోరారు, మత్స్యకారులకు ఉపాధి కోసం ఫిషింగ్ జెట్టీ నిర్మించాలని వారి సొసైటీ భూములకు నష్టపరహారం చెల్లించాలని కోరారు.నాయకులు చెప్పిన విషయాలు సావధానంగా విన్న కలెక్టర్ వీటిపై స్పందించిస్తూ కలెక్టర్ పరిధిలో ఉన్నవి పరిష్కారం చేస్తామని, మిగతా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పదిహేను రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అదికారి, నక్కపల్లి తహాశీల్దార్, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, చందనాడ గ్రామ సర్పంచ్ తళ్ళరోహిణి భార్గవ్, ఎంపిటిసి గంటా తిరుపతిరావు,బుచ్చిరాజుపేట సర్పంచ్ కాళ్ళ శ్రీనువాసరావు,అమలాపురం మాజీ సర్పంచ్ సూరకాసుల గోవింద్,తళ్ళ అప్పలస్వామి,పుణ్యమంతుల బాబ్జీ,వంకా క్రృష్ణ,గెడ్డమూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకి అత్యంత చేరువుగా జనసేన పార్టీ



నక్కపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్:- ప్రజా సమస్యల పరిష్కారంతో రోజురోజుకు జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు చేరువులో ఉందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బోడపాటి శివ దత్త అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో 7వ రోజు పాయకరావుపేట నియోజకవర్గ జనవాణి కార్యక్రమం నిర్వహించారు.నియోజవర్గంలో అనేక ప్రాంతాలనుంచి సమస్యలతో పెద్దలు, మహిళలు జనవాణిలో పాల్గొని వారి సమస్యలను వివరించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ తెలిపారు, పక్క నియోజకవర్గాల నుంచి కూడా ఆర్జీలు రావటం విశేషం అని అన్నారు.అర్జీలు అందుకున్న వారిలో జనసేన పార్టీ జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, రాయవరం మండల సంయుక్త కార్యదర్శి ఎస్కే రంగనాథ్, జగన్నాథరావు, జగన్, పినపాత్రుని సతీష్, మహేష్, కొండబాబు, ప్రసన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోగులకు పాలు, పండ్లు పంపిణీ



భీమునిపట్నం, సెప్టెంబర్ 17, మనం న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జీవిఎంసీ 3 వ వార్డు బీజేపీ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అద్వర్యంలో సిహెచ్సి లో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, బిజేపి నాయకులు పోలుబోతు విజయ, జొన్నలగడ్డ సాయి ప్రవీణ్, ఆకుల భవానీ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి సెప్టెంబర్ 17 మనం బ్యూరో: జిల్లాలో ప్రతి ఒక్కరు తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. మొక్కల పెంపకం పై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు మంగళవారం ఉదయం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా "ప్లాంట్ ఫోర్ మదర్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం దీపిక, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సందీప్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై శ్రీనివాసరావు మొక్కలను నాటారు.



## విశ్వకర్మ కు ప్రత్యేక పూజలు చేసిన టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్

అనకాపల్లి, సెప్టెంబర్ 17 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని స్థానిక గవరపాలెంలో కొలువైన శ్రీ కామాక్షి ఆలయం లో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మకు ప్రత్యేక పూజలు పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్ స్వామి వారికి ప్రత్యేక హెూదా నిర్వహించారు.పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు సందర్భంగా ఆలయ మండపంలో ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు ముత్తుర్తి గంగారావు, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, కార్యదర్శి కొమ్మోజి రాజు, కోశాధికారి పొన్నాడ వెంకట నర్సింహ ఆచారి పెదబాబు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గృహాలు ప్రారంభోత్సవాలు



పెదబయలు సెప్టెంబర్ 17మనం న్యూస్ : ప్రధానమంత్రి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శంఖుస్థాపన చేశారు , జాతికి అంకితం చేయడంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భువనేశ్వర్(ఒడిస్సా)లో పాల్గొన్నారు, అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకంలో 2883 పూర్తి చేసిన గృహాలను గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గృహ ప్రవేశాలు చేయించారు . అందులో భాగంగా పెదబయలు మండలం గలగండ పంచాయితీ గసాబు లో పూర్తి చేసిన గృహాలను స్థానిక సర్పంచ్, లోహితాస్ ఆధ్వర్యంలో గృహప్రవేశాలు చేయించారు,ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఈశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్చి, చిన్నబాబు, పంచాయితీలో గృహ నిర్మాణ లబ్దిదారుల, ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

# ఉపకార్ కప్-24 సీజన్ 2 మెగా క్రికెట్ ఆక్షన్స్‌కి అనూహ్య స్పందన

విశాఖపట్నం సెప్టెంబరు 17 మనం న్యూస్: ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార్ కప్-2024 సీజన్ 2 మెగా క్రికెట్ టోర్నమెంట్(ఐపీఎల్ రేంజ్)కి క్రీడా కారుల నుంచి అనూహ్య స్పందన లభిచింది. విశాఖలోని తూర్పు నియోజవకర్గంలో 24 ఫ్రాంచైజీలు 400మంది ప్లేయర్లను కొనుగోలు చేశాయి. మంగళవారం విశాఖలోని ఆరిలోవ తోటగరువు రాధాక్రిష్ణ కళ్యాణ మండపంలో జరిగిన ఆడిషన్స్ అండ్ ఆక్షన్స్ అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఆక్షన్స్ ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు ఆదేశాల మేరకు మేనేజర్ సుధీర్ అండ్ టీమ్ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజన్ మీడియాతో మాట్లాడుతూ, ఈరోజు మొత్తం 880 మందికి పైగా క్రీడాకారులు రిజిస్ట్రేషన్లు చేసుకోగా.. ఫ్రాంచైజీలు మాత్రం 400 మంది ప్లేయర్లను కొనుగోలు చేశాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ క్రికెట్ టోర్నీకి అనుకున్నదానికంటే అనూహ్య రీతిలో స్పందన లభించిందన్నారు. కేవలం ఒక్కరోజు మాత్రమే ఆక్షన్స్ కి సమయం కేటాయించడంతో రాత్రి 8.30 గంటల వరకూ ఆక్షన్స్ జరిగాయన్నారు. ప్రస్తుతం సెలక్ట్ అయిన టీమ్ లకు ఉపకార్ ట్రస్టు నుంచి క్రికెట్ కిట్లను, క్రీడాకారులందరకీ టీషర్లు అందజేస్తామన్నారు. అక్టోబరు 3 నుంచి ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్ లో క్రికెట్ లీగ్ ప్రారంభం అవుతుందన్నారు. ఉపకార్ కప్-2024 సీజన్ 2 మెగా క్రికెట్ టోర్నీకి ముందుగా అన్ని ఏర్పాట్లు చేపట్టడానికి ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు



అనుమతులు జారీచేశారన్నారు. స్నేహపూర్వక వాతవారణంలో ఉత్సాహంగా ఈ టోర్నమెంట్ ను నిర్వహించేందుకు నేటి నుంచి పనులు ప్రారంభిస్తున్నట్టు వివరించారు.

**క్రికెట్ టోర్నీ విజేతలకు భారీ నగదు బహుమతులు**

ఈ సీజన్ లో కప్ గెలుచుకున్నవారికి మొదటి ప్రైజ్ క్రింద రూ.1.20లక్షలు, రెండవ ప్రైజ్ రూ.60వేలు, మూడవ ప్రైజ్ రూ. 30, వేలు అందిస్తారు. దానితోపాటు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ క్రింద ఒకరికి రూ.10వేలు, బెస్ట్ బ్యాట్స్ మెన్ కి రూ. 5వేలు, బెస్ట్ బౌలర్ కి రూ.5వేలు, బెస్ట్ ఫీల్డర్ కి రూ.2వేలు అందజేస్తారన్నారు. కాగా మరిన్ని వివరాలకు రెహమాన్-9010024108, నవీన్-8341250320, సుధీర్-8639247388, నాగు-9390548005 నెంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## సర్వసభ్య సమావేశంలో అధికారులు

# ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి

గొలుగొండ సెప్టెంబర్ 17 మనం న్యూస్:-మండలంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రోటోకాల్ అధికారులు తప్పని సరిగా పాటించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయం తో ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసే పద్ధతిని అధికారులు విస్మరించడం సరైనది కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పదవి కాలం రెండు సంవత్సరాలు ఉంది ఆ విషయాన్ని అధికారులు మర్చిపోకుండా గ్రామ అభివృద్ది అందరినీ కలుపుకొని ముందుకు వెళ్ళాలని జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, వైస్ ఎం పి పి సుర్ల ఆదినారాయణ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం లో సూచించారు.అలాగే ఈ కార్యక్రమంలో టిడిపి సర్పంచ్లు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డేవిడ్ రాజ్, పలువురు మండల అధికారులు,పలువురు టిడిపి,వైసిపి ఎంపీటీసీలు,పలువురు టిడిపి వైసిపి సర్పంచులు, పాల్గొన్నారు.



# ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్‌లో 441 దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి సెప్టెంబర్ 17 మనం బ్యూరో:-జిల్లాలో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ లో 441 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మంగళవారం ఉదయం 10-00 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి సమావేశ మందిరంలో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు.భూమి సేకరణలో వివిధ



సమస్యలపై నష్టపరిహారం అందని రైతులు 441 మంది దరఖాస్తుల సమర్పించారని కలెక్టర్ తెలిపారు. చందనాడ నుండి 237 దరఖాస్తులు, బుచ్చయ్యపేట నుండి 18 దరఖాస్తులు, డిఎల్ పురం నుండి 48 దరఖాస్తులు, రాజయ్యపేట నుండి 54 దరఖాస్తులు, వేంపాడు నుంచి 84 దరఖాస్తులు వచ్చినట్లుగా కలెక్టర్ తెలిపారు.రైతులు సమర్పించిన 441 దరఖాస్తులను సంబంధిత రెవెన్యూ అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేసి నివేదికను 15 రోజులలోపు తనకు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి జయరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నక్కపల్లి తాసిల్దార్ మరియు వారి సిబ్బందితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా సిగ్గు రాలేదా?

## స్టీల్ ప్లాంట్ పై మా చిత్తశుద్ధినే శంకిస్తారా?

## వైసీపీపై గంటా ఫైర్




మధురవాడ సెప్టెంబరు 18 మనం న్యూస్....ప్రతీ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూసే వైసీపీకి ఎన్నికల్లో సౌండ్ లేకుండా రౌండ్ వేసి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకా సిగ్గు రాలేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సాగర్ నగర్ లో మంగళవారం తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ అనేక మంది బలిదానంతో ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఒక పరిశ్రమగా కంటే తెలుగువారి ఆత్మ గౌరవానికి సంబంధించిన అంశంగానే చూస్తామని, దాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలో ఉండగా రాజీనామాలు చేయడం వల్ల ఉపయోగం ఉండదని చెప్పారని, ఇప్పుడు విపక్షంలో కూర్చున్నాక రాజీనామాల గురించి మాట్లాడడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు ఒకలా మాట్లాడే వైసీపీ నాయకులకు విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. 1999లో వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు స్టీల్ ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదన ఆగడానికి, స్టీల్ మంత్రి కుమారస్వామి విశాఖ వచ్చి స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని ప్రకటన చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవే కారణమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కోసం టిడిపి ఎమ్మెల్యేగా 2021లో తాను రాజీనామా చేశానని, పార్టీ విశాఖ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు ఆమరణ దీక్ష చేశారని, అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్టీల్ ప్లాంట్ కు మాంగనీస్ గనుల లీజు గడువు పెంచారని, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడంలో తమ చిత్తశుద్ధికి ఇంతకన్నా ఏం రుజువు కావాలని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న 5 ఏళ్లలో రాష్ట్రంలో ప్రధాన సమస్యల గురించి పట్టించుకోకుండా గాడిదలు కాశారా అని తీవ్ర స్వరంతో నిలదీశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమైన కారణంగానే వీపు విమానం మోత మోగించే తీర్పు ఇచ్చారని తెలిపారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగింత

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




అనకాపల్లి సెప్టెంబరు 17 మనం బ్యూరో:- ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుండి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 మార్గదర్శకాలను వర్చువల్ విధానం లో మంగళవారం ఉదయం ప్రారంభించారు.ఈ వర్చువల్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాస రావు, గృహ నిర్మాణ శాఖ డిఈ లు, ఇఇ లు, ఏఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్,శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తో కలిసి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహాల మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నమూనా తాళాలను అందజేశారు.

# మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తరాదు



## నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి సెప్టెంబర్ 17 మనం బ్యూరో:-జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం అమలుపై స్థానిక గాంధీ నగర్ లో గల జీవీఎంసీ హైస్కూల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పెడుతున్న మెనూ పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ భోజన పదార్థాలను రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేసి విద్యార్థులతో టాబ్లెట్స్ వేయించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, చిన్నపిల్లలు ఎంత మంది ఉన్నారు, గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు వారికి అందుతున్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





